
ట్రాఫిక్ పోలీసులకు వాటర్ బాటిళ్లు అందజేస్తున్న **మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్**


స్వామి వివేకానంద సంస్థలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ **జహీర్ అహ్మద్, ద్రోణంరాజు శ్రీవత్సవ్, అప్పారావు తదితరులు**


పాపాహోంలో జెండా వందనం చేస్తున్న **డీసీపీ అజిత వేజెండ్ల తదితరులు**


మహిళా కళాశాలలో పతాకావిష్కరణలో పాల్గొన్న **ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు**

స్వాతంత్య్ర ప్రభ.. త్రివర్ణ శోభ

• ఘనంగా ఇండిపెండెన్స్ డే వేడుకలు • పలు చోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలు • సమరవీరుల త్యాగాలకు పలువురి నివాళి


దేశనాయకుల వేషధారణలో ఆకట్టుకున్న గాయత్రీదేవి ఇంగ్లీషు మీడియం స్కూల్ చిన్నారులు


ప్రకృతి చికిత్సాలయంలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ


జోన్-4 కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న జెడ్సీ మల్లయ్యనాయుడు


కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పతాకావిష్కరణలో పాల్గొన్న ఈవో శోభారాణి


అల్లిపురం గోవింద్‌రోడ్డులో పతాకావిష్కరణ చేస్తున్న 33వ వార్డు అధ్యక్షుడు రమేష్, పచ్చిరిపల్లి రాము


34వ వార్డులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి తదితరులు


చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఏవీఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ సింహాద్రినాయుడు


మాట్లాడుతున్న ఎంజీఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీఎస్ నాగభూషణం


సెబాస్టియన్ కాలనీలో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పూర్ణిమ

దాబాగార్డెన్స్: నియోజకవర్గంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మువ్వెన్నల జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకున్నారు. కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో..

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ ఈవో కె.శోభారాణి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు, స్వీట్లు, చాక్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో కె.రాజేంద్రకుమార్, వేదపండితులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సంస్థలో..

స్వామి వివేకానంద సంస్థలో నిర్వహించిన వేడుకల్లో సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, ద్రోణంరాజు శ్రీవత్సవ్, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ ప్రతినిధి మక్సూద్ అహ్మద్ పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. జెండా వందనం నిర్వహించారు. అనంతరం భారీ జెండా ప్రదర్శించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, చాక్లెట్లు అందజేశారు. ప్రత్యేక వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభించారు.

పాపాహోమ్‌లో..

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్ర దినోత్సవమని పాపాహోమ్ వైస్ చైర్మన్, డీసీపీ అజిత పేర్కొన్నారు. పాపాహోమ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. పాపాహోమ్ విద్యార్థులు బాగా చదువుకుని, దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాపాహోమ్ అధ్యక్షుడు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి వి.ప్రకాశరావు, ఉపాధ్యక్షుడు పంపాన వెంకటేశ్వరరావు, కోశాధికారి రమేష్‌చంద్ జైన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో..

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్య్రం మహనీయుల త్యాగఫలమని, దాన్ని కాపాడుకోవడం, అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ క్యాడెట్లు పరేడ్ నిర్వహించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కె. గీతాంజలి, పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో..

అల్లిపురంలోని శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విశాఖ జిల్లా శిష్టకరణ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎస్‌కే మహంతి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా దక్కిన స్వాతంత్య్ర ఫలాలు అందరికీ దక్కాలన్నారు. ఈ సందర్భంగా శిష్టకరణ కులానికి సేవలందించిన 101 సంవత్సరాల శేషగిరిరావును సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షుడు ఆరికతోట చంద్రమౌళి, జిల్లా శిష్టకరణ సంఘం కోశాధికారి డి.హరనాథ్, జయతి ఉమా మహేశ్వరరావు, సాహిని రమేష్, శశిధర్, రవిశంకర్, కల్లేపల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీదేవి చారిటబుల్ ట్రస్ట్‌లో..

గాయత్రీదేవి చారిటబుల్ ట్రస్ట్, కొణతాల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దుర్గాలమ్మ గుడి సమీపాన గాయత్రీదేవి ఇంగ్లీషు మీడియం స్కూల్లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏయూ జియోఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ పి.త్రినాథ్, కొణతాల ఫౌండేషన్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్ పాల్గొని జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.హరిత, ఎల్.స్వాతి, ఎస్.మంగ భారతి, రమణమ్మ, సునీత, మల్లికా, మధు తదితరులు పాల్గొన్నారు.

పాతనగరం అంబుసరంగ్ వీధిలో..

పాతనగరం అంబుసరంగ్ మసీదు కమిటీ దరూల్ హిక్‌మా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం కమిటీ నాయకులు సుస్సద్ అలీఖాన్, అబ్దుల్ అజీజ్, కలీల్ అహ్మద్, స్థానిక కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక మదర్సాలోని జియా వుల్ ఇస్లాం విద్యార్థులు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలలో..

స్థానిక ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడితో పాటు గ్రేటర్ విశాఖపట్నం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నేతాజీ పాల్గొని జెండా ఎగురవేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, స్వరాజ్యలక్ష్మి, గాంధీ, ఏవీఎన్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయంలో..

మహారాణిపేటలో ఉన్న ప్రకృతి చికిత్సాలయంలో నిర్వహించిన జెండా పండగలో ప్రముఖ ప్రకృతి చికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, క్షీరాబ్ధి, పూజిత, ఎస్.మహేష్, రూపాకుల రవికుమార్, ఆదినారాయణ, బంగారమ్మ, కొండమ్మ రాహుల్, రాము, స్మిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహంలో..

ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహం, పరిశీలనా గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాధ, సీడబ్ల్యూసీ సభ్యులు రజని, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి స్వాతంత్య్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా బాలికలకు వ్యాస రచన, చెస్, కేరమ్స్, మ్యూజికల్ చెయిర్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నయోమి, హోం పర్యవేక్షణాధికారి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..

రాంనగర్‌లోని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంప్రసాద్, సోషల్ మీడియా చైర్మన్ సన్‌మూర్తి, సత్తార్, వీఎస్ఎన్ మూర్తి, ఇస్మాయిల్, రెడ్డి, అప్పారావు, శ్యామ్, వాసంతి, లక్ష్మి, నారీమణి, నారాయణమ్మ, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పీఎస్‌లో..

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ జీడీ బాబు నేతృత్వంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు.

జోన్-4 కార్యాలయంలో..

జగదాంబ: జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో కృష్ణంరాజు, ఏసీపీ ఝాన్సీ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగఫలమే స్వాతంత్య్రం..

అమర వీరుల త్యాగఫలమే మనం అనుభవించే స్వాతంత్య్రమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం 35వ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో దుర్గాలమ్మ గుడి జంక్షన్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొన్నారు. సమరయోధులను స్మరించుకుంటూ యువత ముందుకు నడవాలన్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులకు హాట్ వాటర్ బాటిళ్లు, చిన్నారులకు స్వీట్లు, చాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిటీ సెక్రటరీ ఆదివిష్ణురెడ్డి, సౌత్ మైనార్టీ అధ్యక్షుడు సువార్తరాజు, పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ జీరు సూర్యనారాయణరెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మళ్ల బుజ్జి, గంగాధర్, నాగిరెడ్డి, పుష్ప, పి.రమణమ్మ, వై. రమణమ్మ కనకమ్మ, రవి, శేఖర్, భాగ్యలక్ష్మి, వినోద్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

అల్లిపురం: జీవీఎంసీ 32, 33, 34 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రముఖులు జెండాలు ఆవిష్కరించారు. చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

34వ వార్డులో..

వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి వార్డులో భూపేష్ నగర్, తారకరామకాలనీ, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో పలు సంఘాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, బి.గోవింద్, సూరిబాబు, దుర్గారావు, అప్పలరాజు, రాజేష్, అనిల్, వెంకట రమణ, దాసరి యల్లయ్య, పెద దానయ్య, చిన దానయ్య, వాసుపల్లి యల్లారావు, లక్ష్మణరావు, బొడ్డు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో..

అల్లిపురం మెయిన్‌రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము, పీవీఎస్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం వార్డులో సీనియన్ సిటిజన్ పీల శంకరరావును ఘనంగా సత్కరించారు. చిన్నారులకు మిఠాయిలు పంపిణీచేశారు. మిరపకాయలవీధిలో జరిగిన కార్యక్రమంలో పచ్చిరిపల్లి రాముతో పాటు వార్డు నాయకుడు ఎం.రమేష్ పాల్గొని విద్యార్థులకు పెన్సిళ్లు, ఎరేజర్లు, చాక్లెట్లు అందజేశారు.

➡ గోవింద్‌రోడ్డు 33వ వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, పచ్చిరిపల్లి రాము తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరమెట్ట దేవస్థానం మాజీ చైర్మన్ ఆదారి వెంకట మహేష్, మహిళా నాయకురాలు సలాది భాను, సంతోష్‌కుమార్, సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు సూరినాయుడు, కొల్లు సత్యవతి, పీవీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ ఎంజీఎం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీఎస్ నాగభూషణం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అప్పలరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ 32వ వార్డు రైల్వే క్వార్టర్స్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్ఞానాపురంలో..

కంచరపాలెం: జోన్-5 జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జెడ్సీ బి.రాము జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జోనల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

41వ వార్డులో..

జీవీఎంసీ 41వ వార్డులోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ పతాక ఆవిష్కరణ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బహుమతులు, ఆటో స్టాండ్ డ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో..

జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ముఖ్య అతిథి ఐఎన్‌హెచ్ఎస్ కల్యాణి మెడిసిన్ విభాగాధిపతి, సర్జన్ కెప్టెన్ డాక్టర్ మాధురి పాల్గొని జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, డాక్టర్ సుజాత, సోనీ, ప్రత్యూష, మౌసమీ, డాక్టర్ పి.కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కుటుంబం చెంతకు వృద్ధురాలు



పైడమ్మను కొడుకు సాంబమూర్తికి అప్పగిస్తున్న పోలీసులు, ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసు

అల్లిపురం: శ్రీహరిపురానికి చెందిన చోడుపల్లి పైడమ్మ (77) ఎండు చేపలు అమ్ముతూ జీవిస్తోంది. గురువారం పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడింది. తల్లి కనిపించలేదని కొడుకు సాంబమూర్తి వెతకడం ప్రారంభించాడు. చివరికి ఏయూటీడీ మహిళా షెల్టర్ హోంలో ఉందని తెలుసుకుని శుక్రవారం షెల్టర్‌కి వచ్చాడు. దీంతో 2వ టౌన్ కానిస్టేబుల్, ఏయూటీడీ సిబ్బంది సమక్షంలో పైడమ్మను కొడుకు సాంబమూర్తికి అప్పగించినట్లు కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు.

కుట్టుమిషన్లు అందజేత


బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థికి కుట్టుమిషన్ అందిస్తున్న ముజీబ్‌ఖాన్

జగదాంబ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 39వ వార్డులోని ఇద్దరు బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ కుట్టుమిషన్లు అందజేశారు. పేద విద్యార్థులకు ఆసరాగా నిలుస్తున్న బ్రిడ్జ్ స్కూల్ మరింత బాగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల భరత్, సూర్యప్రకాష్, మామిడి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ పోగొట్టుకున్న బ్యాగు అందజేత


విజయలక్ష్మికి బంగారు వస్తువులు, నగదు అందజేస్తున్న టూటౌన్ క్రైం ఎస్ఐ సునీల్

అల్లిపురం: ఆర్టీసీ కాంప్లెక్స్‌లో బ్యాగు మరిచిపోయి వెళ్లిపోయిన మహిళకు ఆమె బ్యాగును సురక్షితంగా పోలీసులు అప్పగించారు. అక్కయ్యపాలెం ఎన్‌జీజీవోస్ కాలనీకి చెందిన పి.విజయలక్ష్మి శుక్రవారం సాయంత్రం ఎస్.రాయవరం వెళ్లేందుకు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లారు. ఆమె బస్సు రాగానే బ్యాగు కుర్చీలో వదిలేసి బస్సు ఎక్కేశారు. అది గమనించిన ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుల్ కేఎస్ కుమారి, డ్యూటీలో ఉన్న ఎస్ఎం సమక్షంలో టూటౌన్ కానిస్టేబుల్ కేఏ రాజుకు అందజేశారు. బ్యాగు దొరికిన విషయాన్ని విజయలక్ష్మి మనవడు కె.వాసుదేవరాజు తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో టూటౌన్ క్రైం ఎస్ఐ సునీల్ బ్యాగు తెరిచి చూడగా బంగారం, రూ.3 వేల నగదు గుర్తించారు. బంగారం, డబ్బుతో సహా బ్యాగు ను వారికి అప్పగించారు. వారు పోలీసులు, ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

మురళీనగర్: విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి, కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీవీ సత్యనారాయణ మూర్తి అన్నారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంకేతిక విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకుమార్ పాల్గొన్నారు.కళాశాలలోని వివిధ బ్రాంచీలలో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు వింజమూరి విజయ మెమోరియల్ ట్రస్ట్ అధినేత వింజమూరి సుబ్బారావు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. అలాగే బీఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అదే విధంగా, కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ ఇనిస్టిట్యూట్ (గైస్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించి, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రతిభకు పురస్కారాలు


ప్రతిభ అవార్డు అందుకుంటున్న కేజీహెచ్ హెడ్ నర్స్ ఉషారాణి


కమిషనర్ కేతన్‌గార్గ్ నుంచి అవార్డు తీసుకుంటున్న జీవీఎంసీ జోన్-4 డ్రైవర్ హరీష్


కలెక్టర్, సీపీ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న ఎంజీఎం హైస్కూల్ విద్యార్థిని హాసిని

శ్రావణ శుక్రవారం.. ఆధ్యాత్మిక వైభవం

దాబాగార్డెన్స్: సకల సౌభాగ్యాలు ప్రసాదించే శ్రావణ లక్ష్మి నామస్మరణతో నగరం మార్మోగింది. శ్రావణమాసపు పవిత్ర శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఇళ్లల్లో అమ్మవారిని పూజించారు. బంగారు కాసులతో కొలిచారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవారు స్వర్ణాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పూజలో పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా శ్రీలక్ష్మీదేవి వెండి ప్రతిమలు బహుమతిగా ఇచ్చారు. ఆలయ మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ఈవో శోభారాణి, ఏఈవో కె.రాజేంద్రకుమార్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కురుపాం మార్కెట్ సమీపంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు రజత వస్త్రాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు.


ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

ఘనంగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు

కంచరపాలెం: జ్ఞానాపురంలో శుక్రవారం దేవమాత మోక్షారోపణ మహోత్సవం, 125 సంవత్సరాల జూబ్లీ ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు సెయింట్ పీటర్స్ ప్రాంగణంలో పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చేరుకున్నారు. దేవమాత మహోత్సవాన్ని పురస్కరించుకుని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ నేతృత్వంలో విశాఖ అగ్ర పీఠాధిపతుల రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఉడుముల బాలశౌరి, విశ్రాంత అగ్ర పీఠాధిపతులు రెవరెండ్ మల్లవరపు ప్రకాష్ దివ్యబలిపూజ, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా పతాకావిష్కరణ, దివ్యపూజా బలి నిర్వహించారు. పీపీసీ అధ్యక్షుడు ముసురు రాజేష్, ఫాదర్లు విమల్‌రాజ్, ప్రేమ్‌కుమార్, పరంజ్యోతి, బోగి సంజీవ్, లాము జయరాజు, సంఘాల ప్రతినిధులు శేషుబాబు, కమిటీ సభ్యులు ఫ్రాన్సిస్, మీసాల స్వర్ణలత, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.


దేవమాత విగ్రహం వద్ద మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్

రూ.1.50 లక్షలతో మొక్కల ఏర్పాటు..

జ్ఞానాపురంలో జరుగుతున్న మరియమాత మోక్షారోపణ మహోత్సవాలకు వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ రూ.1.50 లక్షలతో వార్డులోని పలు వీధుల్లో గల ఆర్చిలు, విగ్రహాల వద్ద మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. వార్డు ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ, దేవమాత ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.


దేవమాత పల్లకితో బిషప్, చర్చి ఫాదర్లు

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు


గాజుల అలంకరణలో ఉమాదేవి అమ్మవారు


విశేష అలంకరణలో సాగరగిరి కనకదుర్గమ్మ అమ్మవారు

అల్లిపురం: శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా టూటౌన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలో వెలసిన ఉమా దేవి అమ్మవారిని ఆలయ అర్చకుడు భార్గవ శర్మ ఆధ్వర్యంలో గాజులతో విశేషంగా అలంకరించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. నీలమ్మ వేప చెట్టు అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ఆలయ అర్చకుడు జోగారావుశర్మ ప్రత్యేక నిర్వహించారు. అల్లిపురం శ్రీ అలివేలు మంగమ్మ ఆలయం, మూడుగుళ్ల కనకదుర్గమ్మ ఆలయం, కెప్టెన్ రామారావు జంక్షన్‌లోని రేణుక యల్లమ్మ అమ్మవారి దేవాలయం, జెండా చెట్టు వీధిలోని విజయ దుర్గాలమ్మ, యారాడ కొండపై వెలసిన సాగరగిరి కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.